## మఱ్ఱిచెట్టు

[21 వ పేజీ తరువాయి]

తలెత్తి వేసుకుంటూ ముందుకు చూచాను. అప్పుడు బైర్లు క్రమ్ముక పోతున్న నా కళ్ళకు కనిపించింది. ఒక్కటే ఒక్కటి! అది పచ్చటి ముద్దలా కనిపించింది. ఆకాశానికి హత్తుక పోయిన చిత్రపటంలా కనిపించింది.

కానీ వెనుకటి పరిచయం వల్ల పోల్చుకున్నాను—అది మఱ్ఱి చెట్టు!

మళ్లీ అరమైలు దూరం ఎలా నడవగలిగానో నాకు తెలియదు. స్వప్రయత్న మేమీ లేకుండా అంత దూరం నడవ గలగడం ఎలా సాధ్యమైందో చెప్పలేను. కళ్ళు తెరిచేసరికి నేనా మఱ్ఱి చెట్టు నీడలో పడి వున్నాను. నా దగ్గరగా కూర్చుని నాన్నగారు తడి గుడ్డతో మెల్లగా ముఖాన్ని తుడుస్తున్నారు.

కళ్ళు తెరువగానే "లేచి కూచోరా రామం" అన్నారు. కూర్చున్నాను.

చెట్టులోనుంచి నాలుగాకులు త్రెంపుకుని విస్తరిగా ఖేర్చారు. టిఫిన్ కారియరులోని అన్నాన్ని తీసి అందులో వుంచారు. "నువ్వు తింటుండరా రామం! నేను వెళ్లి నీళ్ళు తీసుకొస్తాను" అంటూ కారియర్ తీసుకుని బయల్దేరారు.

ఆకులోని అన్నం వైపొకసారి చూచాను. తల పైకెత్తి మంచి నీళ్లకోసం వెళ్తున్న నాన్నగారి వైపొకసారి చూచాను.

మాసిపోయిన పంచ...చిరుగులు పడిన చొక్కా...పగుళ్ళు కనిపిస్తున్న పాదాలు..తన సౌఖ్యాన్నిత్యాగం చేసి, తన అవసరాలను విస్మరించి ఆయన తన బ్రతుకును ఎవరికోసం అంకితం చేశారు?

చుట్టూరా కష్టనష్టాలే ఆయనకు! కానీ ఆ కష్టనష్టాలు ఎవరిపైకి ప్రసరించ గూడదని ఆయన ఆకాంక్ష?....

నాన్నగారు నీళ్ళు తెచ్చారు. నేను భోజనం ముగించాను.

"ఎండ తగ్గాక వెళ్దాంగానీ కాసేపు పడుకోరా రామం." అన్నారు నాన్నగారు.

* * * *

ఆ సంఘటన జరిగి చాలా కాలమైంది. ఆ మఱ్ఱి చెట్టును తలచుకున్నప్పుడల్లా నాకు మా నాన్న గారు జ్ఞప్తికి వస్తారు. నాన్నగారిని తలచుకున్నప్పుడల్లా ఆ మఱ్ఱి చెట్టు మదిలో మెదలుతుంది. కానీ నాన్నగారు చనిపోయారు. మఱ్ఱి చెట్టు మాత్రం అక్కడే వుంది. భూకంపాలు సంభవించకపోతే, ఝంఝా మారుతాలు చెలరేగి చెట్టును వ్రేళ్లతో సహా మూలమట్టంగా పెల్లగించక పోతే, బొగ్గుల కోసం కల్పతరువును పొడిచే మానవుని అజ్ఞానం విజృంభించి ధరాగాన పడక పోతే ఆ చెట్టు శతాబ్దాల పాటు అక్కడే వుంటుంది గూడా!

## టైగర్

[26 వ పేజీ తరువాయి]

అందులో వ్రాసినదాన్ని బయటకు చదివిందావిడ. అందులో ఇలా వుంది.

అమ్మా,

నేను అత్తయ్యగారింట్లో ఒక కుక్కపిల్లని చూశాను. ఆ కుక్కపిల్ల చాలా బావుంది. చెవులమీద మచ్చలున్నాయి..... వాళ్ళమ్మ చదవటం ఆపింది.

నాకు నవ్వు ఆగిందికాదు. పొట్ట పగిలేటట్టు నవ్వాను. ఎందుకంటే ఆ వుత్తరం మిష్కా వ్రాసిందే.

చాలారోజులు గడిచాయి. టైగర్ దొరుకుతుందన్న ఆశ వదులుకున్నాం మేము.

— — — — —

వేసవి సెలవలు అయిపోయాయి. మాకూ సెలవలంటే విసుగెత్తింది. ఆ రోజున స్కూలో మా పాతటీచరుకాక కొత్త టీచరు వచ్చింది.

ఆవిడ మమ్మల్నిలా అడిగింది.

"మీలో ఎవరన్నా పద్యాలు చదవగలవారున్నారా?" మిష్కా లేచి నిలబడ్డాడు.

ఆరోజున రైల్లో చదివిన పద్యాలు అప్పచెప్పటం మొదలుపెట్టాడు.

మా టీచరు ఏదో జ్ఞాపకంచేసుకోవాలని తంటాలుపడటంనేనుగమనించాను.

హటాత్తుగా ఆవిడ మిష్కాను ఆపి, "ఆరోజున రైల్లో పద్యాలు చదివింది నువ్వేనా?" అని అడిగింది.

"అవును నేనే" అని సమాధానమిచ్చాడు మిష్కా.

"సరే. క్లాసు అయిపోయినతరువాత డిపార్టుమెంటుకిరా" అని మా టీచరు అంది.

క్షణ మొక యుగంలా గడిచింది మాకు. క్లాసయిపోయినతరువాత మేముడిపార్టుమెంటుకు వెళ్ళాం. మిష్కా లోపలి కెళ్ళాడు. నేను బయటే నుంచున్నాను. చాలాసేపు అయినతర్వాత మిష్కా బయటికి వచ్చాడు.

"ఏమని చెప్పింది టీచరు?" నేను ప్రశ్నించాను.

"మనం ఆరోజున తీసుకువచ్చింది ఆవిడ పెట్టెట. ఆవిడ చెప్పిన గుర్తులన్నీ సరీగ్గా సరిపోయాయి. ఆ పెట్టెను వాళ్ళింటికి తీసుకురమ్మని చెప్పింది. ఇదిగో అడ్రసు" అని మిష్కా ఒక కాగితం ముక్క చూపించాడు.

మేంఆరోజు సాయంత్రం పెట్టె పుచ్చుకుని ఆవిడ ఇంటికి వెళ్ళాం. ఒక చిన్న అమ్మాయి తలుపుతీసింది. ఆ అమ్మాయికి టీచరుపేరు చెప్పాం.

"అయితే మీరు పెట్టె తీసుకువచ్చారన్నమాట" అంటూ లోపలికి దారితీసింది. ఆ అమ్మాయివెంట మేమూ లోపలికి వెళ్ళాము.

ఆ అమ్మాయి లోపలికెళ్ళి మా టీచరుని

పక్కనే కూచున్నాడు రైల్లో. ఆయనదేనట ఆ పెట్టె.

ఆయన పెట్టె తెరచి అందులోంచి కళ్ళజోడు తీసి కళ్ళకు తగిలించుకున్నాడు.

"మేం ఇది దొరికిందని నోటీసు అంటించాం" మిష్కా చెప్పాడు.

"నేను ఎప్పుడూ నోటీసులు చదవను. ఈ సారి ఏమన్నా పోతే అప్పుడు తప్పకుండా చదువుతాను." అని అన్నాడు ఆ వృద్ధుడు.

ఇదేసమయానికి ఒక కుక్కపిల్ల పరిగెత్తుకు వచ్చింది.

"టైగర్" అని మేము అరిచాము. ఒక్కసారిగా టైగర్ మమ్మల్నిచూసింది. సంతోషంతో మా దగ్గరకు వచ్చింది.

"ఈ కుక్కపిల్ల మేం తీసుకువచ్చిన పెట్టెలో వుంది. బహుశా మేం మీ పెట్టెని తీసుకొని వచ్చివుంటాం ఇదంతా నా తప్పు" అన్నాడు వృద్ధుడు.

తరువాత వాళ్ళు మా పెట్టెని మాకిచ్చారు. కొంచెంసేపు గడిచినతరువాత మేము టైగర్ని, పెట్టెని తీసుకొని వచ్చేశాం.

మే ఇంటికివచ్చేసరికి బోలెడుమంది మా కోసం ఎదురుచూస్తున్నారు.

"మీదగ్గరేనా పెట్టెవుంది" వారు మమ్మల్ని అడిగారు.

"అవును, కాని మేము దానిని ఒకళ్ళకి ఇచ్చేశాం"

"అయితే మీరు వెంటనే అతికించిన నోటీసులు చించేయండి" అంటూ వారు వెళ్ళిపోయారు.

ఆ తరువాత మిష్కా, నేను ఊళ్ళోకి షికారుగా వెళ్ళాము. పనిలో పని అని అతికించిన నోటీ

## జవదాటని ఇల్లాలు

భర్త: ఏమే! పంచిపాత్ర ఎక్కడుంది?

భార్య: పిల్లాడు నూతిలో పారేశాడు...

భర్త: అట్లా ఎట్లా పారేశాడే!...

భార్య: పారెయ్యలేకేం పాడ్యమికి? అయిదేళ్ళు దాటలాయి వాడికి....

భర్త: సరేలే! పోనీ ఉద్ధరిణన్నా ఇలాపడెయ్

భార్య: అదీ నూతిలోనే వుంది.

భర్త: అదీ వేశాడు?

భార్య: అది నే వేశానండీ.

భర్త: నువ్వు వెయ్యడమేమిటే దర్భాగ్యురాలా.

భార్య: అట్లా విడతానేం? "ఉద్ధరిణా పంచిపాత్రా ఒక్కచోట వుండకపోతే గొంతు పిసుకుతానని మీరేగా అన్నారు మొన్న."